

RNI.NO.APTEL16333-TC

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily



అనకాపల్లి | సంపుటి: 1 | సంచిక: 302 | శనివారం | 27-4-2024 | ఎడిటర్ : చింతమనేని అనీల్ కుమార్ | పేజీలు : 4 | వెల : 3.00

## నా గెలుపు అనకాపల్లి జిల్లా అభివృద్ధికి మలుపు సిఎం రమేష్





**- అఖిల గాండ్ల తెలకుల ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో సిఎం రమేష్**

అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 26: జిల్లా అఖిల గాండ్ల తెలకుల సంక్షేమ సంఘం 24 మండలాల ప్రతినిధులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం శనివారం గవరపాలెం రైతు భారతి కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కూటమి బీజేపీ పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ పాల్గొన్నారు. ఆయనను సంఘం సభ్యులు పుష్ప గుచ్చం అందించి, నూకాలమ్మ చిత్ర పటాన్ని బహుకరించారు. రమేష్ సమక్షంలో కొందరు యువకులు బిజెపిలో జాయిన్ అయ్యారు. సీఎం రమేష్ కి సంఘం ప్రతినిధులు పలు సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కూటమి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ ఎంపీ గా విజయం సాధించాక మీ సంఘ సమస్యలన్నీ పరిష్కరిస్తానని, మీ అభివృద్ధికి కావాల్సిన విధంగా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లాలో ఉన్న ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు, తనను కూడా కమలం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మీకు కమిటీ హాల్ నిర్మిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నా గెలుపు అనకాపల్లి జిల్లా అభివృద్ధి కి మలుపు అన్నారు. మీ పిల్లలకి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి గుద్ధ నాగ జగదీశ్వర రావు, టిడిపి పట్టణం అధ్యక్షులు డాక్టర్ కేకేవి నారాయణ రావు, సంఘం గౌరవ అధ్యక్షులు రాజవూడి కోటేశ్వర రావు, యెల్లేటి కరుణాకర నాయుడు, అధ్యక్షులు గండేపల్లి వెంకట్రావు, కోశాధికారి కొమ్మనాపల్లి వాసుదేవరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా రహిత ఆంధ్రప్రదేశ్ ఏ మహా కూటమి పార్టీల లక్ష్యం





**- రాష్ట్రంలో జరిగిన ల్యాండ్, సాండ్, కల్తీ లిక్కర్, గంజాయి మాఫియాలకు జగన్ మోహన్ రెడ్డే గ్యాంగ్ లీడర్**

అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 26: కశింకోట మండలం లోని కొత్తపల్లి, బుచ్చయ్యపేట, పేరాంటాల పాలెం, జోగారావు పేట గ్రామాల లోని ఉపాధి హామీ కూలీలతో జరిగిన సమావేశంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తనయుడు సిఎం రీత్విక్ పాల్గొన్నారు. శుక్రవారం ఈ సమావేశం లో గోవింద మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు కోసం కేంద్ర బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు మహా కూటమిగా ఏర్పడ్డాయి అన్నారు. కూటమి అధికారం లోకి వస్తే కేంద్రం సహకారంతో పోలవరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులను పూర్తిచేస్థాం అన్నారు. అన్నపూర్ణగా పిలిచే రాష్ట్రాన్ని గంజాయి ప్రదేశ్ గా జగన్ మార్చేశారన్నారు. అంతే కాకుండా రాజకీయంగా ప్రాంతీయ విభేదాలను జగన్, వైసీపీ నాయకులు ప్రజల్లో కల్పిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలి అని చూస్తున్నారు అని కానీ ప్రజలు వీటిని సాగనివ్వరు అన్నారు. రిత్విక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే రైతులకు ఏటా 20 వేల రూపాయిలు పెట్టుబడి సాయంగా ఇస్తుంది అన్నారు. మహిళలకు సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం గా ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అవ్వ తాతాలకు 4 వేల రూపాయలుగా పెన్షన్ పెంచి వారి ఇంటికే ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఉమ్మడి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ కి కమలం గుర్తు పై, అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు గాజు గ్లాసు గుర్తు పై తమ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మూల జంపలో సుందరపు ప్రచారం





యలమంచిలి పెన్ సత్తా ఏప్రియల్ 26: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి కూటమి అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్, ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ సోదరుడు మూలజంప గ్రామంలో ఉపాధి పని కూలీలా వద్ద ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలిసి ఎన్డీఏ కూటమి ఎలమంచిలి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాకు గాజు గ్లాస్ గుర్తు పైన, అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న సీఎం రమేష్ కి కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అయితే ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులకు గత 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న కన్నబాబు హామీఇచ్చి శారదా నదికి ఎటువంటి బ్రిడ్జి ను వేయలేదని వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఒక పడవ ఇవ్వడం జరిగిందన్నారు. శారదా నది అవతల మా పొలాలు ఉన్నాయి కావున మాకు శారద నదిని దాటడానికి వీలుగా బ్రిడ్జి కావాలని వీరు విజయ్ కుమార్ ని అడిగారు. దానికి విజయ్ కుమార్ స్పందిస్తూ కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను పరిశీలించి శారదా నదిని దాటడానికి వీలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. దానికన్నా ముందుగా మీకు ఒక పడవని ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు చాలా సంతోషించి మా ఓట్లు మొత్తం గాజు గ్లాసు, కమలం గుర్తు కే అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దినుబాబు, యూనిట్ ఇంచార్జ్ వేగి రాము, మండల పార్టీ ఉపాధ్యక్షులు అందుకూరి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో ప్రాంతీయ స్థాయి మేధా శక్తి పై పవర్ క్విజ్ ని నిర్వహిస్తుంది





పరవాడ పెన్ సత్తా ఏప్రియల్ 26:ప్రాంతీయ స్థాయి మేధా శక్తి పై ప్రత్యోగిత మరియు పవర్ క్విజ్ ని ఎన్టీపీసీ సింహాద్రిలో ఏప్రిల్ 25, 26 తేదీల్లో నిర్వహించబడింది. శుక్రవారం సంజయ్ కుమార్ సిన్హా (హెూప్, సింహాద్రి) ప్రాంతీయ స్థాయి మేధా ప్రత్యోగిత పవర్ క్విజ్ ని కార్యమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొన్న వారందరినీ ప్రాజెక్ట్ హెడ్ సిన్హా అభినందించారు. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ, ఈ పోటీల్లో పాల్గొనే వారందరికీ, ఎన్టీపీసీ కుటుంబానికి చెందిన సందర్శకు లందరికీ కొత్తదాన్ని నేర్చుకోవడానికి, వారి జ్ఞానాన్ని పెంపొందించడానికి ఖచ్చితంగా ఒక సువర్ణావకాశాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమం ప్రారంభంలో బి బి పాత్ర (హెచ్ఆర్ హెడ్) ముఖ్య అతిథి సంజయ్ కుమార్ సిన్హాకు, పాల్గొన్న వారందరికీ, ప్రేక్షకులకు స్వాగతం పలికారు.పవర్ క్విజ్‌లో ప్రాంతీయ స్థాయి మేధా శక్తి పోటిల్లో ఉద్యోగుల విభాగంలో 4 కేటగిరీల కింద దక్షిణ ప్రాంత ప్రధాన కార్యాలయంతో సహా వివిధ ప్రాజెక్టుల 6 బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటిల్లో విజేతలు మే నెలలో జరిగే జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటారు. కార్యక్రమం లో పలు




## 24 వ వార్డు బిజెపి జనసేన నుండి వైస్సార్సీపీలో చేరికలు





**- కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు**

విశాఖ పెన్ సత్తా ఏప్రియల్ 26: వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర నియోజకవర్గం కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశంలో 24 వ వార్డు గాంధీనగర్ కు చెందిన బిజెపి, జనసేన నుండి పలువురు యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కె కె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై నేడు పార్టీలో చేరిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి, ఈ ఎన్నికల్లో వైసీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు డా.బి.ఆర్.అంబేద్కర్, విశ్వ విద్యాలయ పాలకమండలి సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి, 24 వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముమ్మర ప్రచారం



చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 26: కాంగ్రెస్ పార్టీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి జగత శ్రీనివాస రావు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. నియోజవర్గం లోని పలు గ్రామాలు తిరుగుతూ తనకు ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అంటున్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఆటోల్లో ప్రచారం చేయిస్తున్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంత ప్రచారం చేయలేదని ఇప్పుడు తాను ప్రయత్నం చేస్తున్నానని అంటున్నారు. ఈయన పాయకరావు పేట నుండి వచ్చి చోడవరం పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి పలు సేవలు అందించడంతో ఆ పార్టీ అధిష్టానం గుర్తించి ఈయనకు టికెట్ కేటాయించింది. ఆ సంతోషంతో చోడవరం పరిసర ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారు.

# మాడుగులకు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా సీఎంరమేష్





## - మాడుగుల మనదే మెజారిటీ మనం అనుకున్నంత రావడమే ముఖ్యం

మాడుగుల పెన్ సత్తా ఏప్రియల్ 26: మాడుగుల అంటే సీ.ఎం రమేష్, రమేష్ అంటే మాడుగుల అనే విధంగా, ఎం.పీ గా గెలవకముందు మాడుగుల గెలిచిన తరువాత మాడుగుల కి ఎ రీతిలో అభివృద్ధి అయిందొ చేసి చూపిస్తా అని అనకాపల్లి జిల్లా కూటమి బీజేపీ ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బండారు సత్య నారాయణ మూర్తి తో రమేష్ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రమేష్ మాట్లాడుతూ చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలు, మోడీ గ్యారంటీ మా ప్రచార అస్త్రాలు అన్నారు. స్థానిక అధికారపార్టీ నాయకుల అరాచకాలు, దోపిడీలు మీద మేము ఇప్పటికే అస్త్రాలు ఎక్కుపెట్టాం అని, అవినీతి చేసిన ఎవ్వరినీ వదిలేది లేదు అని అన్నారు. ఇప్పటివరకు దోచేసిన వందల ఎకరాలు రికార్డులు, సర్వే నంబర్ల వివరాలు నా దగ్గర భద్రమగా ఉన్నాయి అని తెలిపిన అనకాపల్లి పార్లిమెంట్ ఉమ్మడి కూటమి అభ్యర్థి రమేష్ వైసీపీ నాయకులను హెచ్చరించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి ,పెందుర్తి కి పోటీగా మాడుగుల అభివృద్ధి చేసే దిశగా తీసుకెళ్లే భాధ్యత బండారుదే అని రమేష్ అన్నారు. మన మాడుగుల మనవడు, మన మాడుగుల అల్లుడు బండారు సత్యనారాయణ మూర్తి ని భారీ మెజారిటీ తో గెలిపించే బాధ్యత మనదే అని ఊరురా చెప్పండి అంటూ రమేష్ విజ్ఞప్తి చేశారు. మాడుగుల అభివృద్ధి లో తనను బాగస్వామిని చేసి, ఒక్క అవకాశం ఇవ్వండి అని అభ్యర్థించిన అసెంబ్లీ అభ్యర్థి బండారు సత్య నారాయణ మూర్తి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో మాడుగుల నియోజకవర్గం లో కూటమి అభ్యర్థులు ప్రచారం లో జోరు పెంచారు. శుక్రవారం కె కోటపాడు గుల్లేపల్లి గ్రామ దుర్గాదేవి గుడిలో పూజలు అనంతరం ర్యాలీ మొదలు అయ్యి, గోండుపాలెం సెంటర్ లో ప్రసంగం అనంతరం, కె. కోటపాడు గ్రామము అంతా రోడ్ షో నిర్వహించారు. దారంత మహిళలు హరతులతో ఘన స్వాగతం పలికారు. దారి పోడుగునా కార్యకర్తలు, ప్రజలు హుషారు తో ప్రచారం లో జోష్ తీసుకువచ్చారు. ముందుగా గోండుపాలెం రోడ్ షో లో వీరు ప్రసంగించారు. అనంతరం కోటపాడు అయ్యన్న స్కూల్ నుండి మొదలు అయిన రోడ్ షో సెంటర్ వరకు వచ్చిన తరువాత ప్రచార రథం మీద నుండి సీ.ఎం రమేష్ మాట్లాడుతూ రెండు ఆటోలు వస్తే ఆగిపోయిన, వాహనాలు చూస్తే అర్ధమవుతుంది ఇక్కడ నాయకులు చేసిన అభివృద్ధి ఎంతవుందో అని అన్నారు. ఇక్కడ రైతాం గాని కి తీరని అన్యాయం జరుగుతుంది అని, మాడుగుల లో డ్రిప్ ఇరిగేషన్ లేదు, రైతులకు ఆదాయం లేదు, కనీసం కేంద్ర ప్రభుత్వం వి ఎటువంటి ప్రోత్సాహలు కుడా అందడం లేదు అన్నారు. సుజల స్రవంతి పనులు పూర్తి చేయలేకపోయిన వైసీపీ ప్రభుత్వం మనకు వద్దు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మాడుగులకు సెజ్ ఏర్పాటు చేసి స్థానిక యువత కు ఉద్యోగాలు వచ్చేలా కృషి చేస్తాను అని, యువత కి భరోసా కల్పించారు. వైసీపీ అభ్యర్థి ఆఫిడివిట్ లో సైతం నిజాలు చెప్పలేక పోతున్నారన్నారు. ఇప్పటివరకు దోచేసిన వందల ఎకరాలు భూమి ని అధికారపార్టీ నాయకులు దోపిడీ, వారి అరాచకాలు మీద మేము ఇప్పటికే శస్త్రాలు ఎక్కుపెట్టాం అని, అవినీతి చేసిన ఎవ్వరినీ వదిలేది లేదు అంటూ హేచ్చరికలు జారీ చేశారు. మాడుగుల లో మనకు మంచి మెజారిటీ రావాలి అని దాని కొరకు సైనికులు లా కష్టపడాలి అంటూ పిలుపునిచ్చారు. వచ్చే నెల మొదటి వారంలో మన ప్రాంతానికి మోడీ వస్తున్నారు అని రోజు రోజుకి బల పడుతున్నాం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒక కంట్లో కమలం, ఒక కంట్లో సైకిల్ మాత్రమే మనకు కనపడాలి అన్నారు. అసెంబ్లీ అభ్యర్థి బండారు సత్య నారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి, పెందుర్తి కి పోటీగా మాడుగుల అభివృద్ధి చేసే దిశగా తీసుకెళ్లే భాధ్యత ఈ బండారుదే అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామ నాయుడు, ఇంచార్జ్ పీవీజీ ప్రసాద్, డొకం నరసింహ మూర్తి, కోటపాడు నాయకులు, ఉమ్మడి పార్టీల నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# టిడిపి నుంచి వైసీపీ లోకి చేరిన పలువురు నాయకులు

## - కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి అమర్నాథ్



గాజువాక పెన్ సత్తా ఏప్రియల్ 26: తెలుగుదేశం పార్టీ కి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు 73 వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జగన్ మోహన రెడ్డి అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ఇస్తున్న నమ్మకాన్ని, ధైర్యాన్ని చూసి తామంతా వైసిపిలో చేరుతున్నామని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను పార్టీ అధిష్టానం ఎప్పుడూ విస్మరించదని వారికి కష్ట సుఖాల గురించి ఆలోచిస్తుందని చెప్పారు. వైసిపిలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయని ఆయన తెలియజేశారు. వైసీపీలో చేరిన వారిలో కరణం కనకారావు, దాసరి హరీష్, గేదెల లక్ష్మణరావు, కరణం దుర్గారావు, వసంత రమణ, వాసపల్లి రాజు. నీలకాయల అప్పలరాజు, మడకల గోవిందరావు పెద్దింటి రామకృష్ణ, గొర్లి శివకుమార్ తదితరులు ఉన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన రిత్విక్



అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 26: అనకాపల్లిలో విజయంతంగా నిర్వహించిన విజయీభవ ర్యాలీ కి ఆటోలో వస్తూ ప్రమాదవ సాత్తు గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి, వైద్యులతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరిన అనకాపల్లి ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ తనయుడు రిత్విక్.

# 82 వార్డు కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం





అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 26: 82 వార్డు లో కార్పొరేటర్ మందపాటి సునీత జానకి రామరాజు ఆధ్వర్యంలో శుక్రవారం రెండవ రోజు వైఎస్సార్ సిపి పార్టీ ఇంటింటికి ఎన్నికల ప్రచారం ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్ లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదవారి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. అనకాపల్లి జిల్లా అభివృద్ధి చెందాలంటే స్థానిక నాయకుడినే గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, దాడి బోగలింగం, ఆడారికిషోర్, గొన్న బత్తుల వెంకటరమణ కాండ్రేగుల సతీష్ కుమార్, దాడీ సూరిబాబు, మద్దాల గణేష్, పొలభర శెట్టిశ్రీను, కాండ్రేగుల జగ్గారావు, కాండ్రేగుల రామకృష్ణ, గైపురి రాజు, మొగులపల్లి సుబ్బారావు, కర్రి భాస్కరరావు, సోమోదుల హేమ, పలక సత్యనారాయణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల 191 వ ఉంజల్ సేవ కార్యక్రమం





అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 26: గౌరీ పంచాయతన దేవస్థానం నందు గౌరీ పరమేశ్వరుల 191 వ ఉంజల్ సేవ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమాన్ని దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిదులైన పండితులచే నిర్వహించబడినది. ఈ ఉంజల్ సేవలో కాండ్రేగుల మురళీకృష్ణ చంద్రకళ దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు గౌరీ గీత మహిళా మండలి, సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి పాల్గొన్నారు. తుమ్మా పాత్రులు చక్రవర్తి ఆధ్వర్యంలో అన్నమాచార్య వాగ్దేయ వరదాయిని బృంద సభ్యులచే జానపద నృత్యాలు, శివ కీర్తనలు భక్తులను ఎంతగానో ఆ కట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది

# ఈదులపాక బోనంగి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో గోవిందరావు



పరవాడ పెన్ సత్తా ఏప్రియల్ 26: జనసేన సీనియర్ నాయకులు (ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి ) బుగిడి రామ గోవిందరావు ఆధ్వర్యంలో పరవాడ మండలం ఈదులపాక బోనంగి గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కూటమి అభ్యర్థుల గుర్తులు, సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేశారు. ప్రచారం లో ఉమ్మడి కూటమి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు కి గాజు గ్లాసు గుర్తు పై, కూటమి బీజేపీ ఎంపీ సీఎం రమేష్ గుర్తు కమలం పై తమ ఓటు వేసి బారీ మెజారిటితో గెలిపించాలి అని గ్రామస్తులను కోరారు.

# ధర్మ శ్రీ ప్రచారానికి విశేష స్పందన- ప్రజల నీరాజనాలు





చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 26: స్థానిక ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ ప్రచారానికి విశేష స్పందన లభిస్తుంది. పార్టీ శ్రేణులతో కలిసి గ్రామాల్లో ఉదయం, సాయంత్రం ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం లక్కవరం, సింహాద్రిపురం గ్రామాల్లో ప్రచారం విశేషంగా ఆకట్టుకోగా ప్రజలు నీరాజనాలు పట్టారు. మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలకి ఆయన రావడంతో సంతోషం తెలిపారు. అలాగే రావికమతం మండలం కౌగుంట, కొమిర, కెవిపి అగ్రహారం తదితర గ్రామాలు తిరిగి ప్రచారం చేశారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనకు మరొక అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని, ఇప్పటివరకు ఉన్న కొన్ని పెండింగ్ పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో లక్కవరం సర్పంచ్ సీరంరెడ్డి దేవుడమ్మ, ఎస్.వి రమణ, సేనాపతి శ్రీనివాసరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం





అనకాపల్లి పెన్ సత్తా ఏప్రియల్ 26: 81 వ డివిజన్ పాత 15 వార్డు దేముని గుమ్మం నుండి వేగి వీధి రామాలయం వరకు బాబు షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ఇంటి ఇంటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ళ సురేంద్ర ఓటర్ల తో మాట్లాడుతూ రేపు జరగ బోయే ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ కి గాజు గ్లాస్ గుర్తు పై, ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కు కమలం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మారిసెట్టి శంకర్రావు, వార్డ్ సెక్రటరీ కృష్ణ, తిప్పాన అప్పారావు, ఎండకుర్తి అప్పలరాజు, సముద్రాలు వంశీ, నంద్యాల గణేష్, జామి రాజు, వేదుల సూర్యప్రభ, రీసు అప్పలా చారి, పెంటకోట వరప్రసాద్, బర్నికాన సత్తిబాబు, ముమ్మని ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరసనలతో భగ్గుమన్న అర్జెంటీనా



బ్యూనస్ ఎయిర్స్: మితవాద జేవియర్ మిలే ప్రభుత్వ పొదుపు చర్యలపై అర్జెంటీనా విద్యార్థి లోకం భగ్గుమంది. ఉన్నత విద్యకు బడ్జెట్‌లో ఎడా పెడా కోత పెట్టడం, ప్రభుత్వ యూనివర్సిటీ వ్యవస్థను నిర్వీర్యం చేసే మిలే నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో ప్లాజా డి మేయాలో మంగళవారం విద్యార్థులు భారీ మార్చ్ నిర్వహించారు. ' మా కలలను భగం చేయడానికి మీరెవరు?' 'మా భవిష్యత్తును చిదిమేసే అధికారం మీకెవరిచ్చారు?' , 'దేశం అమ్మకానికి సిద్ధంగా లేదు' అన్న నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగిపోయింది. విద్యార్థుల ఆందోళనకు మానవ హక్కుల గ్రూపులు, కార్మిక సంఘాలు, వామపక్షాలు తమ పూర్తి మద్దతు ప్రకటించాయి. నిరసనకారులతో ప్లాజా డిమేయా కిక్కిరిసిపోయింది. ఈ మార్చ్‌నుద్దేశించి అర్జెంటీనా యూనివర్సిటీ ఫెడరేషన్ అధ్యక్షుడు పీరా ఫెర్నాండెజ్ డి పికోలి మాట్లాడుతూ, ద్రవ్యోల్బణం కనివిని ఎరుగని రీతిలో పెరిగిపోయిన ఈ స్థితిలో బడ్జెట్‌లో ఉన్నత విద్యకు నిధులు పెంచాల్సింది పోయి కోత పెట్టడం దారుణమని అన్నారు. విద్యా హక్కు మానవ హక్కు అని , అసమానతలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించే విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాలని ఆయన ఉద్ఘాటించారు.. పబ్లిక్ యూనివర్సిటీలను ప్రైవేట్ పరం చేసే మిలే ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టాల్సిన అవసరముందన్నారు. ఈ ఉద్యమానికి బయట నుంచి మద్దతు ఇస్తున్న పౌర సమాజానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత విద్యకు ఈ ఏడాది కేటాయించిన బడ్జెట్ ఆరు మాసాలకు కూడా చాలదని నేషనల్ ఇంటర్నల్ యూనివర్సిటీ కౌన్సిల్ వ్యాఖ్యానించింది. నిధుల కొరత వల్ల యూనివర్సిటీల్లో కొన్ని ఫ్యాకల్టీలు కొత్తగా చేర్చుకునే విద్యార్థుల సంఖ్యను బాగా కుదించేశాయి. లేబొరేటరీలకు అవసరమైన సామాగ్రి కూడా తెప్పించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ప్రభుత్వ యూనివర్సిటీలు సంక్షోభంలో పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలన్నా ప్రభుత్వ వర్సిటీలను కాపాడుకోవాలని అన్నారు. ఈ నిరసనలపై మాజీ యూనివర్సిటీ ప్రొఫెసర్, పచ్చి మితవాది అయిన మిలే స్పందిస్తూ, మార్పును అడ్డుకోవడమే వీరి పని అని, నిరసనలో పాల్గొన్నవారంతా పాత ముఖాలేనని హేళన చేశారు. తన ప్రైవేటీకరణ విధానాలను సమర్థించుకున్నారు. మిలే ప్రభుత్వం పొదుపు చర్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకుంటే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు.

# ధర్మ శ్రీ సతీమణి ప్రచారం



చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 26: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మ శ్రీ సతీమణి విజయలక్ష్మి చోడవరం ప్రాంతంలో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం గాంధీ గ్రామం, సాయంత్రం కొత్తకోట తదితర ప్రాంతాలు పార్టీ క్యాడర్ తో వెళ్లి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ధర్మ శ్రీ ని గెలిపించాలని ఆమె కోరుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ధర్మ శ్రీ కుమారుడు సూర్య విశ్వనాథం, చిన్న కుమార్తె స్వాతి, ఎంపీపీ గాడి కాసులమ్మ, గ్రామ సర్పంచి గాడి అప్పారావు, దాడి జగదీష్, అతికంశెట్టి శ్రీనివాసరావు, వెలుగుల సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు శ్రీదేవి



చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 26: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని రకరకాలుగా దోచుకుంటున్నారని మళ్లీ వైసీపీ వస్తే రాష్ట్రం అప్పులు ఊపులో కూలిపోతుందని బిజెపి కూటమి అభ్యర్థి సీఎం రమేష్ సతీమణి శ్రీదేవి అన్నారు. శుక్రవారం కొండపాలెం, కోమల్లపూడి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి వైసిపిని దుయ్యబట్టారు. ఉపాధి కూలీలతో సమావేశమై జగన్ మోహన రెడ్డి అధికారం లోకి రాకముందు మద్యపానం నిషేధం అమలు చేస్తామని చెప్పి నకిలీ మద్యాన్ని సైతం అమ్మకాలు చేస్తున్నారని అన్నారు. ఆయనకు ప్రజల ఆరోగ్యం కంటే డబ్బే ముఖ్యమని ఆరోపించారు. రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో మోడీ అధికారంలో ఉంటేనే పేదలకు మేలు జరుగుతుందని, ఐదేళ్లలో సీఎం జగన్ దోచుకున్న డబ్బుతో ఓట్లను కొనాలని చూస్తున్నారన్నారని, వైసీపీ వాళ్లు డబ్బులు ఇస్తే తీసుకుని ఓట్లు మాత్రం బీజేపీ, టిడిపిలకే వేయాలని కోరారు. రాష్ట్రంలో చంద్రబాబు సీఎం అయితే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని, చంద్రబాబు సీనియర్ నాయకులని ఆయన హయంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈర్లే శ్రీరామ్ మూర్తి, సీఎం రమేష్ బంధువు నాగరాజు నాయుడు, బిజెపి ఇన్చార్జి కందర్ప రమణమూర్తి, పరిశీలకులు పద్మజ, మండల బిజెపి అధ్యక్షుడు సీతా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అల్టిమేటం జారీ చేస్తామంటే కుదరదు



బీజింగ్: "చైనాకు అల్టిమేటం జారీ చేయడానికి బ్లింకెన్ ఇక్కడకు వచ్చి ఉన్నట్లైతే, మేము ఆయనకు లొంగిపోం, మా ప్రధాన సమస్యలపై రాజీపడే ప్రసక్తే లేదు" అని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. షాంఘైలో, బ్లింకెన్ "చైనా వాణిజ్య విధానాలు, మార్కెటేతర ఆర్థిక విధానాలపై ఆందోళనలు" లేవనెత్తినట్లు వచ్చిన వార్తలపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. చైనా ఎల్లప్పుడూ మార్కెట్ సూత్రాలకు అనుగుణంగా ఆర్థిక , వాణిజ్య సహకారాన్ని నిర్వహిస్తుందని, బహుపాక్షిక వాణిజ్య వ్యవస్థకు దృఢంగా మద్దతు ఇస్తుందని, ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.. చైనా–అమెరికా ఆర్థిక, వాణిజ్య సంబంధాల ఆరోగ్యకరమైన మరియు స్థిరమైన అభివద్ధికి అనుకూలమైన పరిస్థితులను సష్టించడానికి అమెరికా చైనాతో కలిసి పనిచేస్తుందని అన్నారు. . చైనాలో తన మూడు రోజుల పర్యటనను ప్రారంభించడానికి ముందు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ చైనా కమ్యూనిస్టు పార్టీ షాంఘై చీఫ్ చెన్ జినింగ్‌తో బుధవారం సమావేశమయ్యారు. చైనా–అమెరికా సంబంధాలను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. అయితే ఈ బాధ్యత చైనా , అమెరికా రెండింటిపైనా ఉంది, కాబట్టి ఇది క్రమం, విధేయత కంటే సమాన స్థాయి కమ్యూనికేషన్‌లో ఉండాలని చైనా పరిశీలకులు చెప్పారు, బ్లింకెన్ పర్యటన చైనాను బాగా అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని చైనా భావిస్తోంది. బ్లింకెన్ పర్యటన సందర్భంగా అయిదు అంశాలపై చైనా తన వైఖరిని స్పష్టం చేసింది. చైనాలో మానవ హక్కుల గురించి అమెరికా అసత్య ప్రచారం మానుకోవాలని, దక్షిణ చైనా సముద్రం, తైవాన్ వంటి అంశాలపై చైనా సార్వ భౌమత్వానికి భంగం కలిగించే ఎటువంటి జోక్యాన్ని అనుమతించేది లేదని చెప్పింది. వాణిజ్య సంబంధాలు, ఆంక్షలకు సంబంధించిన అంశాలను ద్వైపాక్షిక చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పింది. వాణిజ్యంలో ప్రతిష్టంభనను తొలగించే అంశంపై ఇప్పటికే రెండు దఫాల చర్చలు జరిగాయి.

# సీఎం రమేష్ ను కలిసిన నాయకులు



చోడవరం పెన్ సత్తా ఏప్రిల్ 26: ఉమ్మడి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ను చోడవరం నాయకులు కలిశారు. టైల్స్ వ్యాపారి సిలపరశెట్టి బుచ్చిబాబు, మల్ల కళ్యాణ్ కుమార్, యాదగిరి సాయి తదితరులు కలిసి చోడవరం ప్రాంత సమస్యలు వివరించి పరిష్కరించాలని కోరారు.

# రిగ్గింగ్ వల్లే వంద శాతానికిపైగా ఓటింగ్




న్యూఢిల్లీ: త్రిపురలోని పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గంలో, రామ్‌నగర్ శాసనసభ స్థానంలో ఈనెల 19న జరిగిన పోలింగ్‌లో వంద శాతానిపైగా పోలింగ్ నమోదుకావడంపై సిపిఎం విస్మయం వ్యక్తం చేసింది. ఈ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, మళ్లీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేసింది. స్వేచ్ఛగా, న్యాయంగా ఈ ఎన్నికలు జరగలేదని సిపిఎం త్రిపుర శాఖ కార్యదర్శి జితేంద్ర చౌదరి విమర్శించారు. మజ్లిస్‌పూర్ సెగ్మెంట్‌లో 105.30 శాతం, ఖాయర్‌పూర్‌లో 100.15 శాతం, మోహన్‌పూర్ సెగ్మెంట్‌లో 109.09 శాతం పోలింగ్ నమోదైంది. "పశ్చిమ త్రిపుర లోక్‌సభ నియోజకవర్గానికి ఎన్నికలు, అదే పార్లమెంటరీ నియోజకవర్గంలో భాగమైన రామ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నిక స్వేచ్ఛగా, న్యాయంగా, సాధారణ పద్ధతిలో జరగలేదని పై రికార్డులు రుజువు చేస్తున్నాయి. బూత్‌లను స్వాధీనం చేసుకున్నప్పుడు, వ్యవస్థీకృత పద్ధతిలో పూర్తిగా రిగ్గింగ్ చేసినప్పుడే ఇటువంటి సరిపోలని పోలింగ్ శాతం జరుగుతుంది" అని విమర్శించారు. "రిటర్నింగ్ అధికారి కార్యాలయం ద్వారా పోలింగ్ స్టేషన్ల వారీగా పోలింగ్ రిపోర్టుల నుండి డేటా సేకరించాం. రిటర్నింగ్ అధికారికి ప్రిసైడింగ్ అధికారి రిపోర్టును అందించే పోలింగ్ స్టేషన్ల వారీ డేటా పబ్లిక్‌గా అందు బాటులో లేనప్పటికీ, డిమాండ్‌ను బట్టి దాన్ని యాక్సెస్ చేయవచ్చు. అలానే వివరాలు తీసుకున్నాం" అని ఆయన తెలిపారు.

# పాలస్తీనియన్లకు అమెరికా విద్యార్థుల సంఘీభావం




వాషింగ్టన్: గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ సైన్యం దాడులను వ్యతిరేకిస్తూ అమెరికాలో విద్యార్థుల నిరసనలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. గాజాలో మారణహోమాన్ని వెంటనే ఆపాలని, ఇజ్రాయెల్ సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ విశ్వవిద్యాలయాల్లో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. వందలాది మంది ర్యాలీల్లో పాల్గొంటున్నారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలియజేస్తున్నారు. ముందస్తుగా అనుమతి లేకుండా వర్సిటీ ప్రాంగణాల్లో శిబిరాలు ఏర్పాటు చేసుకొని, నిరసనల్లో పాల్గొంటున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఒక్కరోజే 100 మందికిపైగా విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. న్యూయార్క్‌లోని కొలంబియా యూనివర్సిటీలో గతవారం విద్యార్థుల ఆందోళన ప్రారంభమైంది. క్రమంగా దేశవ్యాప్తంగా ఇతర యూనివర్సిటీలకు వ్యాపించింది.

# బంగారం కొనలేని స్థితిలో మహిళలు



పాట్నా: భారీగా పెరుగుతున్న ధరలతో దేశంలో అనేక మంది మహిళలు బంగారం కొనలేని స్థితిలో ఉన్నా రని, ఇక 'మంగళసూత్రాలు' గురించి మాట్లాడం ఎందుకని ప్రధానమంత్రి మోడీని ఆర్జేడీ నాయకులు తేజస్వియాదవ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల నుంచి మంగళసూత్రాలను కూడా లాగివేసుకుంటుందని మోడీ చేసిన ఆరోపణలకు స్పందిస్తూ తేజస్వి యాదవ్‌పై విధంగా స్పందించారు. పాట్నాలో విలేకరులతో తేజస్వి యాదవ్ మాట్లాడుతూ.. 'కోవిడ్ మహమ్మారి సమయంలోనూ, నోట్ల రద్దు తరు వాత, పుల్వామా ఉగ్రదాడి, సరిహద్దుల్లో ఘర్షణల కారణంగా అనేక మంది మహిళల మంగళసూత్రాలు తెగి పడ్డాయి. వీటికి ఎవరు బాధ్యత వహిస్తారో ప్రధానమంత్రి మాకు చెప్పాలి' అని అన్నారు. 'ఎన్నికలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉండాలి. అధిక ధరలతో బంగారం మహిళలు కొనలేని విధంగా మారినప్పుడు 'మంగళసూత్రం' వ్యాఖ్యలు ఇప్పుడు ఎందుకు' అని కూడా యాదవ్ అన్నారు. బీహార్‌లో రెండో దశ ఎన్నికలు జరుగుతున్న మొత్తం ఐదు స్థానాలను ఆర్జేడీ, దాని మిత్ర పక్షాలు గెలుచుకుంటాయని తేజస్వి యాదవ్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్నికలు ఎన్డీఏ, ఇండియా వేదిక మధ్యే జరుగుతున్నాయని అన్నారు. 'ఒక వైపు రాజ్యాంగానికి ముప్పు తెచ్చే ఎన్డీఏ, మరోవైపు రాజ్యాంగాన్ని రక్షించాలని అనుకుం టున్న ఇండియా వేదిక. మీరు ఇండియాను లేదా ఎన్డీఏను ఒక్కదాన్నే ఎన్నుకోవాలి' అని తెలిపారు. కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వకపోవడంతో పూర్ణియా స్థానం నుంచి ఇండిపెండెం ట్‌గా పోటీ చేస్తున్న రాజేష్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ ను బీజేపీ బీ–టీమ్‌గా తేజస్వి యాదవ్ విమర్శించారు.

# శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ మ్యానిఫెస్టో విడుదల



ముంబయి: శరద్ పవార్ నేతత్వంలోని నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) మ్యానిఫెస్టో విడుదల చేసింది. 'శపత్‌నామా' పేరుతో గురువారం ఆ పార్టీ మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్ పాటిల్ విడుదల చేశారు. మ్యానిఫెస్టోలో మహిళలు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. మహిళల భద్రత కోసం వారికి సంబంధించిన సైబర్ చట్టాలను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. అగ్నిపథ్ స్కీమ్‌ను రద్దు చేస్తామని, కులగణన చేపడతామని, రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అప్రెంటీస్‌షిప్ హక్కు, ఉద్యోగాలలో మహిళలకు 50 రిజర్వేషన్ కల్పిస్తామని పేర్కొంది. జమ్ముకాశ్మీర్‌కి పూర్తి రాష్ట్ర హోదాకు మద్దతు ఇస్తామని, 'ఒకే దేశం.. ఒకే ఎన్నికలు'ని తిరస్కరిస్తున్నట్లు తెలిపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని పెంచడానికి రాజ్యాంగ సవరణను చేస్తామని, ప్రభుత్వ రంగాలలో కాంట్రాక్ట్ కార్మికులను నిషేధిస్తామని, కార్మికుల ప్రయోజనాలను చట్టబద్ధంగా పరిరక్షిస్తామని పేర్కొంది. పౌరసత్వ (సవరణ) చట్టం (సీఏఏ), జాతీయ పౌరసత్వ నమోదు (ఎన్ఆర్‌సీ), యూఏపీఏ చట్టాలను సమీక్షించి మార్పులను ప్రతిపాదిస్తామని పేర్కొంది. ఇతర చట్టాలు రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమైనవని తెలిపింది. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలకు అధికారం కల్పించడం, విద్యుత్ పంపిణీని సమీక్షించడం, రాజ్యాంగ సవరణలను అమలు చేస్తామని తెలిపింది.

# మరోసారి సంజూకి నిరాశ తప్పదా?

జూన్ నెలలో ప్రపంచ కప్ టోర్నీ ప్రారంభం కాబోతుంది. వెస్టిండీస్ యుఎస్ వేదికలక ఏఐసిసి టోర్నీ జరగబోతుంది అన్న విషయం తెలిసిందే. అయితే ఈ టి20 ప్రపంచ కప్ లో విజేతగా నిలవడమే లక్ష్యంగా అన్ని దేశాల క్రికెట్ బోర్డులు కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాయ్.అయితే గత కొంతకాలం నుంచి వరల్డ్ కప్ గెలవడంలో ప్రతిసారి నిరాశ పరుస్తున్న టీమిండియా జట్టు ఇక ఈసారి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వరల్డ్ కప్ గెలవడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే అత్యుత్తమ జట్టుతో బలిలోకి దిగడానికి సిద్ధమవుతుంది అని చెప్పాలి.అయితే ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్లో బాగా రాణించిన ప్లేయర్లకి అటు వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది అని ఎంతో మంది మాజీ ఆటగాళ్లు కూడా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఐపీఎల్ లో ఎంతో మంది ప్లేయర్లు అద్భుతంగా రానిస్తున్న నేపథ్యంలో.. పోటీ కూడా తీవ్రస్థాయిలోనే ఉంది. దీంతో ఎవరికి చోటు దక్కుతుంది అనే విషయంపై ఉత్కంఠ నెలకొంది అని చెప్పాలి. అయితే గత కొంతకాలం నుంచి బాగా రాణిస్తున్న వరల్డ్ కప్ సమయానికి సంజును పక్కన పెడుతూ వస్తున్నారు సెలెక్టర్లు. అయితే



ఈసారి అతను కెప్టెన్ గా ఆటగాడిగా కూడా సక్సెస్ అవుతున్నాడు. దీంతో అతనికి వరల్డ్ కప్ లో చోటు దక్కడం ఖాయం అని అందరూ అనుకుంటున్నారు. కానీ టీమ్ ఇండియా క్రికెటర్ సంజూకు మరోసారి మొండి చెయ్యి ఎదురయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది.ి20 వరల్డ్ కప్ లో పాల్గొనబోయే భారత జట్టులో వికెట్ కీపర్గా కేఎల్ రాహుల్ను తీసుకునేందుకు సెలెక్టర్లు మొగ్గ చూపినట్లు సమాచారం.

# భర్త ఎవరో చెప్పేసిన ఇలియానా?

మొదటి సినిమాను సూపర్ హిట్ కావడంతో ఆ తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటూ ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్గా మారిపోయింది ఇలియానా. ఇక ఈ అమ్మడి కొంటె చూపులకు కుర్ర కారు దమాల్ అంటూ ఇక ఈమెతో ప్రేమలో పడిపోయారు. ఇక పగటి కలల్లో మునిగిపోయారు అని చెప్పాలి. ఇలా దాదాపు ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోలు అందరితో సినిమాలు చేసిన ఇలియానా ఆ తర్వాత ఒక్కసారిగా ఇండస్ట్రీకి దూరమైంది. బాలీవుడ్లో అవకాశాల కోసం ట్రై చేసిన అక్కడ అదృష్టం కలిసి రాలేదు. అయితే మధ్యలో ఫిట్నెస్ పై దృష్టి పెట్టకపోవడంతో బాగా లావు అయింది. దీంతో అవకాశాలు కూడా తగ్గాయ్.ఇక రవితేజతో అమర్ అక్బర్ ఆంటోనీ అనే సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిన ఇలియానాకు కలిసి రాలేదు. అయితే గత కొంతకాలం నుంచి ఈ ముద్దుగుమ్మ సినిమాలతో కాకుండా ఓ పర్సనల్ విషయంతో వార్తలు తెగ హాట్ టాపిక్ గా మారిపోతుంది. అప్పటికే బ్రేకప్ అయ్యి డిప్రెషన్ లో మునిగిపోయిన ఇలియానా.. ఆ తర్వాత తాను ప్రెగ్నెంట్ అని చెప్పి అందరికీ షాక్ ఇచ్చింది. అయితే భర్త ఎవరో చెప్పకుండానే గత ఏడాది ఆగస్టులో ఈ హీరోయిన్ బిడ్డకు జన్మనివ్వడం చర్చనీయాంశంగా మారిపోయింది అన్న విషయం తెలిసిందే.



అయితే యూఎస్ వ్యాపారవేత మైకేల్ డోలన్ ను ఇలియానా పెళ్లాడినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఎట్టకేలకు తన పెళ్లిపై స్పందించింది ఇలియానా. భర్తతో తన వైవాహిక జీవితం ఎంతో సాఫీగా సాగిపోతుందని.. డోలన్ తనకు ఎంతో సపోర్టుగా నిలిచాడని.. కష్ట కాలంలో తనకు తోడుగా ఉన్నాడు అంటూ ఇలియానా చెప్పుకొచ్చింది.

# కోహ్లీ ఓ అరుదైన రికార్డు?

ప్రపంచ క్రికెట్లో ఎంతోమంది స్టార్ ప్లేయర్లు ఉన్నారు. అయితే అందరిలో రికార్డుల రారాజు ఎవరు అంటే మాత్రం ఒకే ఒక పేరు వినిపిస్తూ ఉంటుంది. అదే టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ గురించి.అందరిలాగానే అతను కూడా ఒక సాదాసీదా క్రికెటర్ గా అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. కానీ తన ఆట తీరుతో అతి తక్కువ సమయంలో తాను ఒక లెజెండ్ అన్న విషయాన్ని నిరూపించుకున్నాడు. ఇక ఇప్పుడు నేటి జనరేషన్ కి తనను మించిన లెజెండ్ మరొకరు లేరు అన్న విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా చేశాడు. ఇప్పటివరకు ఎంతోమంది దిగ్గజ ఆటగాళ్లు కెరియర్ కాలం మొత్తంలో సాధించిన రికార్డులను కోహ్లీ అతి తక్కువ సమయంలోనే బద్దలు కొట్టాడు. ఇక రికార్డుల విషయంలో నేటితరం క్రికెటర్లకు ఎవరికి అందనంత దూరంలో కొనసాగుతూ ఉన్నాడు అని చెప్పాలి. అయితే ఎన్ని రికార్డులు సాధించినప్పటికీ ఇంకా కోహ్లీలో ఇంకా ఏదో సాధించాలి అనే కసి మాత్రం తగ్గలేదు. ఇప్పటికీ కూడా జట్టులోకి కొత్తగా వచ్చిన ఆటగాడిలాగా ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన చేసి ఆకట్టుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు కోహ్లీ. ఇక రికార్డుల వేట కొనసాగిస్తూనే ఉన్నాడు.



అయితే ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఇప్పటికే ఎన్నో రికార్డులు కొట్టిన కోహ్లీ సన్రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో మరో రికార్డు అందుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో 10 సీజన్స్ లో 400కు పైగా పరుగులు చేసిన ఆటగాడిగా కోహ్లీ నిలిచాడు. ఐపీఎల్ 2024 ముందు వరకు 9 ఐపీఎల్ సీజన్స్ లో కోహ్లీ 400 పరుగులు చేయగా.. ఇక ఇటీవల సన్రైజర్స్ తో మ్యాచ్లో ఈ ఏడాది సీజన్ లో కూడా 400 పరుగుల మార్కులు అందుకున్నాడు. దీంతో అరుదైన రికార్డు సృష్టించాడు.

# హీరోని కొట్టడానికి భయమేసింది

మృనాల్ ఠాగూర్.. ఈ అమ్మడు గురించి కొత్తగా పరిచయం అక్కర్లేదు. ఈ మధ్యకాలంలో అయితే ఇండస్ట్రీలో కాస్త గట్టిగానే ఈ హీరోయిన్ పేరు వినిపిస్తుంది. సీతారామం అనే సినిమాతో సెన్సేషనల్ విజయాన్ని దక్కించుకున్న మృనాల్ ఠాగూర్ ఒక్కసారిగా స్టార్ హీరోయిన్గా ఎదిగింది అన్న విషయం తెలిసిందే. ఇక టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో ఎంతో మంది దర్శకులకు ఈ ముద్దుగుమ్మ మొదటి ఆప్షన్ గా మారిపోయింది. ఇక ప్రస్తుతం వరుసగా సినిమా అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్గా కొనసాగుతుంది మృనాల్ ఠాగూర్. మొన్నటికి మొన్న అటు న్యాచురల్ స్టార్నాని సరసన హాయ్ నాన్న అనే సినిమాలో నటించిన మృనాల్ ఠాగూర్ మంచి విజయాలు సొంతం చేసుకుంది. అదే సమయంలో ఇక ఇటీవల విజయ్ దేవరకొండ సరసన ఫ్యామిలీ స్టార్ అనే మూవీలో నటించి.. తన అంతం అభినయంతో ఆకట్టుకుంది. ఇక ఈ మూవీ కూడా మంచి విజయాన్ని సాధించింది అన్న విషయం తెలిసిందే. అయితే కేవలం సౌత్ ఇండస్ట్రీలోనే కాదు అటు బాలీవుడ్ లో కూడా వరుసగా అవకాశాలు అందుకుంటుంది ఈ హీరోయిన్. అయితే నాని హీరోగా నటించిన జెర్సీమూవీహిందీ రీమేక్ లో షాహిద్ కపూర్ సరసన నటించి సూపర్ హిట్ ను ఖాతాలో వేసుకుంది



మృనాల్ ఠాగూర్. ఈ క్రమంలోనే ఇటీవలే ఈ సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఒక ఆసక్తికర విషయం అభిమానతో పంచుకుంది. షూటింగ్లో భాగంగా తన అభిమాన హీరోషాహిద్ కపూర్ ను కొట్టాలంటే తనకు ఎంతగానో భయమేసింది అంటూ మృనాల్ ఠాగూర్ చెప్పుకొచ్చింది. జెర్సీ సినిమాలో షాహిద్ కపూర్ తో కలిసి నటించా. నేను ఆయనకు వీరాభిమానిని. తొలిరోజు షూట్లో ఆయననే చూస్తూ ఉండిపోయాను.

# సన్రైజర్స్ అరదైన రికార్డ్?

సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు పై ఒకప్పుడు ఎవరికి పెద్దగా అంచనాలు ఉండేవి కాదు. ఇక టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగిన సన్రైజర్స్ బాగా రాణిస్తుంది అని నమ్మకం కూడా చాలా మందిలో ఉండేది కాదు.ఎందుకంటే కేవలం బౌలింగ్ విభాగంలో మాత్రమే పటిష్టంగా కనిపించే సన్రైజర్స్.. బ్యాటింగ్లో మాత్రం తేలిపోతూ ఉండేది. కానీ 2024 ఐపీఎల్ సీజన్లో మాత్రం పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఏకంగా మహామహా జట్లను సైతం వణికించే విధంగా సన్రైజర్స్ పటిష్టంగా మారిపోయింది. ఒకరకంగా బ్యాటింగ్ ఊచకోత అంటే ఎలా ఉంటుందో ఈ సీజన్లో సన్రైజర్స్ బ్యాటర్లు చూపిస్తున్నారు. ఏకంగా ప్రత్యర్థి బౌలర్లు ఎందుకు బౌలర్లం అయ్యామా అని బాధపడే విధంగా విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు. ఏకంగా వీర విహారం చేస్తూ ఎన్నో రికార్డులను బద్దలు కొట్టేస్తూ ఉన్నారు. సన్రైజర్స్ ఆటగాళ్ల ఆట తీరు మందు ఇక టి20 ఫార్మాట్లో ఉన్న అన్ని రికార్డులు దాసోహం అవుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక ఇప్పటికే ఐపీఎల్ హిస్టరీలో అత్యధిక పరుగుల రికార్డును హైదరాబాద్ జట్టు రెండు సార్లు బద్దలు కొట్టింది అన్న విషయం తెలిసిందే. ఇక ప్రతి మ్యాచ్ లోను ఇలాంటి ఆట తీరును కొనసాగిస్తుంది. అయితే ఇటీవల రాయల్



చాలెంజర్స్ బెంగళూరు జట్టుతో జరిగిన మ్యాచ్ లో కాస్త తడబడిన హైదరాబాద్ జట్టు ఓటమి చూసింది. అయితే సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు ఓడిపోయినప్పటికీ అటు అరుదైన రికార్డు మాత్రం ఖాతాలో వేసుకుంది. ఈ సీజన్లో ఏకంగా ఇప్పటివరకు 100 సిక్సర్లు బాదేసింది సన్రైజర్స్. ఇలా ఒక ఐపిఎల్ సీజన్లో ఇలా 100 సిక్సర్లు బాధటం ఆ జట్టుకు ఇదే తొలిసారి కావడం గమనార్హం. అంతకు ముందు 2022లో 97 సిక్సర్లు, 2016లో 89 సిక్సర్లు, 2018లో 88 సిక్సర్లు బాదింది సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు.

# లక్కీ ఛాన్స్ కొట్టేసిన శ్రీలీలా?

శ్రీలీలా.. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్గా కొనసాగుతోంది. పెళ్లి సందడి అనే చిన్న సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ ఇక మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.అంతేకాదు తనలో ఉన్న టాలెంట్ ఏంటో అందరికీ అర్థమయ్యేలా చేసింది. తన అందం అబినయంతో ఆకట్టుకోవడమే కాదు ఇక డాన్సులతో అందరిని ఫిదా చేసేసింది ఈ ముద్దుగుమ్మ. తన కొంటె చూపులతో కుర్ర కారు మతి పోగొట్టేసింది. అయితే పెళ్లి సందడి సినిమా తర్వాత వరుసగా అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్గా మారిపోయింది శ్రీ లీల. ఇప్పటికే టాలీవుడ్ లో ఉన్న ఎంతోమంది స్టార్ హీరోలతో జోడి కట్టిన ఈ ముద్దుగుమ్మ.. బ్లాక్ బస్టర్ హిట్లను ఖాతాలో వేసుకుంది అని చెప్పాలి. అయితే శ్రీ లీల నటిస్తున్న మరికొన్ని సినిమాలు కూడా ప్రేక్షకులు ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. అయితే ఈ హాట్ బ్యూటీ కి సంబంధించి ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. దళపతివిజయ్ హీరోగా నటిస్తున్న సినిమాలో శ్రీ లీలా ఛాన్స్ కొట్టేస్తుందట. అదేంటి ఈ సినిమాలో ఆల్రెడీ వేరే హీరోయిన్



సెలెక్ట్ చేశారు కదా అంటారా.. అయితే హీరోయిన్ పాత్ర కోసం కాదు ఏకంగా ఒక స్పెషల్ సాంగ్ కోసం ఛాన్స్ దక్కించుకుందట శ్రీలీల. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరోదళపతివిజయ్ గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అనే సినిమాలో నటిస్తున్నాడు అన్న విషయం తెలిసిందే. ఇక ఈ మూవీలో స్టార్ హీరోయిన్శ్రీ లీల స్పెషల్ అప్పీరియన్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఒక ఐటమ్ సాంగ్ లో దళపతివిజయ్ తో కలిసి కాలు కదపబోతుందట ఈ ముద్దుగుమ్మ. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇకపోతే వెంకట్ ప్రభు దర్శకత్వంలో ఈ మూవీ తెరకెక్కుతుంది అన్న విషయం తెలిసిందే.

# క్రికెట్ అనలిస్ట్ షాకింగ్ కామెంట్స్?

ప్రస్తుతం ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులు అందరూ కూడా మరో నెల రోజుల్లో ప్రారంభం కాబోయేి20 వరల్డ్ కప్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే జూన్ నెలలో ప్రారంభం కాబోయే వరల్డ్ కప్ లో ఈసారి విశ్వవిజేతగా నిలవబోయే టీం ఏది అన్నది ఆసక్తికరంగా మారిపోయింది. అయితే అన్ని దేశాల క్రికెట్ ప్రేక్షకులు కూడా ఇదే విషయంపై చర్చించుకుంటున్నారు. కాగా వరల్డ్ క్రికెట్లో పటిష్టమైన జట్లలో ఒకటిగా కొనసాగుతున్న టీమిండియాకు గత కొంతకాలం నుంచి వరల్డ్ కప్ టైటిల్ గెలవడం అనేది కేవలం కలగానే మారిపోయింది అన్న విషయం తెలిసిందే. కొన్ని ప్రపంచకప్ టోర్నిలలో సెమీఫైనల్ ఫైనల్ వరకు చేరుకున్నప్పటికీ చివరి అడుగులో తడబడుతూ చివరికి టైటిల్ను చేజార్చుకుంటుంది. గత ఏడాది ఇండియా వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ టోర్నీలో కూడా ఇదే జరిగింది.



అయితే జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ లో మాత్రం తప్పక విజయం సాధించి విశ్వవిజేతగా నిలవాలని అనుకుంటుంది భారత జట్టు. ఇక అత్యుత్తమ టీం తో బరిలోకి దిగేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటుంది. కాగా వరల్డ్ కప్ జట్టుకి కెప్టెన్గా రోహిత్ శర్మ వ్యవహరించబోతున్నాడు అన్న విషయం తెలిసిందే. రోహిత్ సారథ్యంలో ఈసారి టీమిండియా వరల్డ్ కప్ గెలవడం ఖాయమని అందరూ అభిప్రాయపడుతున్నారు.

# హిట్టు కోసం మన తెలుగు డైరెక్టర్ పై భారం?

బాలీవుడ్ స్టార్ హీరోషాహిద్ కపూర్ తో సినిమా చెయ్యడానికి వంశీ పైడిపల్లి ట్రై చేస్తున్నారని సమాచారం తెలుస్తుంది. ఇటీవల హీరోని కలిసి ఓ కథ నేరేట్ చేశారని, అది ఆయనకు నచ్చడంతో సినిమా చేద్దామని చెప్పారని టాక్.అయితే షాహిద్ కపూర్, వంశీ పైడిపల్లిని స్టార్ ప్రొడ్యూసర్ 'దిల్' రాజు కలిపారట.ఆయనతో దర్శకుడు దిల్ రాజుకి మంచి రిలేషన్షిప్ ఉంది. 'మున్నా' మూవీతో వంశీ పైడిపల్లిని దర్శకుడిగా ఇంట్రడ్యూస్ చేసింది దిల్ రాజే. ఆ తర్వాత 'బృందావనం', 'ఎవడు', 'మహర్షి', 'వారిసు' సినిమాలు వాళ్ల వీరి కలయికలో వచ్చాయి. వంశీ పైడిపల్లి తీసిన ఒక్క 'ఊపిరి'కి తప్ప మిగతా అన్ని సినిమాల నిర్మాణంలో దిల్ రాజు ఉన్నారు. ఇక షాహిద్ కపూర్ హీరోగా హిందీలో 'జెర్సీ'ని రీమేక్ చేశారు. ఇద్దరితో పరిచయం ఉండటంతో మీటింగ్ ని ఎరేంజ్ చేసి ప్రాజెక్ట్ సెట్ చేశాడు.ఇక షాహిద్ కపూర్ హీరోగా వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై 'దిల్' రాజు, శిరీష్ ప్రొడ్యూస్



చెయ్యనున్నట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. తెలుగు డైరెక్టర్లతో చేసిన సినిమాలతో హిందీలో షాహిద్ కపూర్ భారీ బ్లాక్ బస్టర్ అందుకోవడం లేదంటే పెర్ఫార్మన్స్ విషయంలో పేరు తెచ్చుకోవడం జరిగింది. విజయ్ దేవరకొండ 'అర్జున్ రెడ్డి' మూవీని హిందీలో ఆయన రీమేక్ చేశారు. ఇక ఆ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి.

"PEN SATTA" Telugu Daily Printed, Published and owned by CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Published at D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. and Printed at Chaitanya Vaaradhi Printers, Do.No.2-99, Bharinikam, Paravada, Anakapalli, Visakhapatnam-531 021. Editor : CHINTAMANENI ANILKUMAR, D.NO.1-1, RAJULA ILLA PAKKANA,VENKATAPURAM, THANAM POST, MUNAGAPAKA MANDAL, ANAKAPALLI, VISAKHAPATNAM, ANDHRAPRADESH-531021. Cell : 98853 15759, RNI.NO.APTEL16333 T-C, E-mail:anilchintamaneni@gmail.com